# వయసొచ్చి కులికే కాలం వస్తే ఆకలి తీరేనా?

కె. జి. హెచ్. జంక్షనులో క్రౌన్ బేకరి.

అద్దాల వెనుగ్గా అందాలు చిందిస్తూ రకరకాల కేకులతో, పలురకాల పుడింగులతో, ప్రతివార్నీ ఆకర్షిస్తూ- అనేకానేక ఆహార పదార్థాలతో బహు పసందుగా ఉంది. బేకరి గిడ్డంగిలోంచి బైటపడిందో పుడ్డింగ్.

ఓ జత పల్చటి పెదాల్ని దాటి, మరో జత 'ముత్యాల వరుస' మధ్యగా ఇరుక్కుపోయిందా 'ప్లమ్'.

ఆ 'ప్లమ్'ని కొరకబోతున్న ఓ 'స్లిమ్' పిర్రమీద, గీకినట్లో, గోకినట్లో, తాకినట్లో — మొత్తం మీద ఏదో అయింది.

ఆ 'స్పర్శ'కు ఉలిక్కిపడ్డ 'జెన్నీబేబి' మరుక్షణం ఛటాలున తల త్రిప్పి. మరో క్షణానికి ఛటుక్కున తెల్లబోయింది — తన చేతిలో వున్న 'తెల్లకోటు' కన్నా తెల్లగా!

"ఛీ! నాస్టీ! ఎవరలవాటు చేశారో ఈ పిల్లకు అడుక్కోవటం? ఏదో ఆ నోటితోనే ఏడవచ్చుగా. డర్టీ బిచ్" విసుక్కుందా "పిచ్చిపిల్ల."

ఆ విసుగులోనె విసురుగా నేలమీదకు విసరివేయబడిందా పిల్ల చేతిలోని "ప్లమ్ కేక్."

నేలమీద నిక్కుతూ నిలబడ్డ ఆ 'పుడ్'ను ఆత్రంగా తీసుకుని, ఆబగా కుక్కుకుందో "నల్లపిల్ల"

* * *

"ప్రవేటు బజార్లో కొని. ప్రక్కవాడికన్నా మనమే ఎక్కువ 'కాజా' తిన్నామేమో?" అన్న అనుమానంతో కొట్టుకుఛావొద్దు; అందరికీ సమానంగానే కాజా తినిపిస్తాం"....అన్న ఆదర్శంతో స్థాపించబడిందా బజార్.

సోషలిజానికి కొండంత అండగా అభివర్ణించబడిందా "మాయాబజార్."

మధ్యతరగతి వాళ్ళకోసం కట్టించిన ఆ మిధ్యభవనం 'సూపర్' జనాలతో సందడి సందడిగా ఉందా సాయంత్రం.

"బజారుకొచ్చి పాలు- బారు కెళ్ళి బీరు" అన్న సమాచార శాఖ నినాదానికి కార్యరూపంగా నిలచిఉందా బజార్ లో 'ఆంధ్రా మిల్క్ పార్లర్.'


పార్లర్ ముందు పెండి పందిట్లో లాగా ఎందరో.... ఎందరో.... సుందరాంగులు అండ్ అంగిణులు. అందర్లో నూ మధ్యగా —

చుక్కల్లో చంద్రుడిలా — ఓ గాబర్డిన్ సూటింగ్. మబ్బుల్లో మెరుపులా — ఓ షిఫాన్ శారీ. ఆ రెంటికీ మధ్య కామన్‌గా —

పున్నమిలో చంద్రుడిలా, పారిస్‌లో వీనస్‌లా- ఓ పచ్చటి పాప.

"భారత దేశంలో పాపలంతా పాలు త్రాగుతాయి" అన్న డాక్యుమెంటరీ ఫిల్ముకు ప్రత్యక్ష సాక్ష్యంగా పాలు త్రాగుతోందా పాప.

"భారత దేశంలో పాపల అవసరాని కన్నా అధికంగా వుంది పాల ఉత్పత్తి"- అన్న పౌర సంబంధ శాఖ ప్రకటనకు ఋజువుగా సగం పైగా పాలు వదిలేసిందా పాప.




పాప వదిలేసిన పాల సీసాను ఆబగా, ఆశగా, ఆత్రంగా అందుకుని గడగడా త్రాగేసిందో నల్లపిల!

ఖాళీ చేసిన సీసానుజాగ్రత్తగా ప్రక్కనున్న స్టాండులో జాగ్రత్త చేసి, మరో ఛాన్సు తగిలేదాకా హాబీగా అడుక్కోవటం ఆరంభించిందా నల్లపిల్ల.

* * *

రెడ్‌క్రాస్ భవనం రోజూలాగ నిశ్శబ్దంగా లేదు ఆ రోజు.

రేకులురాలి, నల్లగా వాడిపోయిన రోజా పువ్వులాఉన్న నల్లపిల్లలతో గడబిడగా ఉంది.

కారణం— అదేదో సంస్థ తరఫున ఓ తెల్ల దొరసాని ఆ భవనంలో రొట్టెలు పంచుతుంది- వారానికో రోజు.

# నల్లపిల్ల నాగి

కె.వి.యస్. నరసింహారావు



రొట్టెలు అందుకున్న పిల్లలు ఆనందంగా పరిగెడుతున్నారా 'రొట్టెల భవనం' వీడి తమ గుడిసెలవైపు.

తెల్ల దొరసాని అందించిన ఆ రొట్టెను లాక్కొని ఆత్రంగా తింటూ, ఆనందంగా బైటికి పరిగెట్టిందో "నల్ల పిల్ల."

* * *

అది ఒక 'స్లమ్'. స్లమ్‌అంటే 'స్లిమ్'గా లేనిది అనిట అర్థం! కాని. స్లిమ్‌గా లేనివన్నీ "స్లమ్స్" కావు!

స్లమ్‌అంటే– పేద్దగోడ. గోడమధ్యలో గేటు. గేటుకి దూరంగా మరో పేద్ద మేడ. మేడకీ - గోడకీ మధ్యగా ఓ తార్రోడ్డు. ఆ రోడ్డు ప్రక్కన అటూ ఇటూ 'ఎవర్ గ్రీన్ ఖింటాన్' చెట్లు. కారిడార్. కారిడార్లో ప్రక్కగా కారు పార్కింగ్ ప్లేసూ, — ఆ ప్లేసులో విమానపు రెక్కల్లాటి కార్లూ, ఆ కారుల్లో జింఖానా రేసు గుర్రపు బొక్కలూ — ఇవ్వేమీ వుండవు! అసలు కార్లే కాదు: కనీసం కారు బొమ్మలు కూడా కనరావా ప్రాంతంలో!! కానీ, కంట్రాక్టరూ. కౌన్సిలరూ కలసి ఏక కంఠంతో, 'ఇది రోడ్డు' అని చెప్పే బాట ప్రక్కన — మురికి నీటి స్విమ్మింగ్ పూల్సుంటాయి. అందులో ఈదులాడే గిడత వెధవలు. గుంటముండలు ఉంటారు. ఆ బాటపైన, "కారు కొనుక్కోవాలని" కలలు కనటం కూడా చేతకాని బొట్టిగాళ్ళు- కారుల్లో తిరుగుతున్నట్లు 'పీప్' అంటూ పరిగెడుతూంటారు. పార్కింగ్ ప్రాబ్లమ్ ఉండి, పెట్రోల్ ప్రాబ్లమ్ లేనందువల్ల ఆ కార్లు సదా పరిగెడుతూనే ఉంటాయి.

అల్లాంటి ప్రాంతానికో ప్రొద్దుట్నే పరిగెత్తుకొచ్చాయి కొన్ని "పడవకార్లు".

ఆ పడవకార్లలోంచి దిగిన "పీటర్ ప్రా"లు అక్కడున్న పిల్లగాళ్ళందరిక్కీ తలా ఒక "మిఠాయి" ప[illegible]

అటు పి[illegible] ... "చాచా నెహ్రూ జిందాబాద్."

"నేటి పిలలే రేపటి పౌరులు."

"భారత్ మాతాకి జై!" వగైరాలు అరిపించారు.

మిఠాయిలు పట్టుకుని పేద్దగా అరుస్తున్న "పిల్లల్ని". అలా అరిపిస్తున్న "పెద్దల్ని" చుట్టుముట్టి కిచకిచలాడాయి కొన్ని కెమేరాలు!

ఆ పిల్లల్లో ఓ "నల్లపిల్ల". అరుపులతో [illegible]టు వెర్రి ఆనందంతో "గెంతులు" [illegible]ంది!

నెహ్రూ పుట్టినందుకు కాదు!

మిఠాయి దక్కినందుకు!

* * *




చాచా నెహ్రూ అలా మరో మూడు సార్లు పుట్టాడు.

ఆ నల్లపిల్ల అలా అరుస్తూ గెంతులు వేసింది- మరో రెండు సార్లు.

మూడవసారి కూడా అరిచింది.

కానీ గెంతలేదు.

కానీ ఏడ్చింది మిఠాయి దక్కనందుకు.

* * *

కె. జి. హెచ్. జంక్షన్ లో క్రౌన్ బేకరీ.

అద్దాల వెనుగ్గా అందాలు చిందిస్తూ
రకరకాల కేకులతో
పలురకాల పుడ్డింగులతో
ప్రతివార్నీ ఆకర్షిస్తూ—
అనేకానేకాక ఆహార పదార్థాలతో
'బహు పసందుగా' ఉంది.

బేకరీ గిడ్డంగిలోంచి బైటపడిందో పుడ్డింగ్.

ఓ జత 'దొండ పండ'ను దాటి, మరో జత 'దానిమ్మ గింజల' వరుసమధ్య వసందుగా ఇరుక్కు-పోయిందా ప్లమ్.

ఆ 'ప్లమ్'ని కొరకబోతున్న 'స్లిమ్' పిర్రమీద గీకినట్లో, గోకినట్లో, తాకినట్లో మొత్తంమీద ఏదో అయింది.

ఆ స్పర్శకు ఉలిక్కి-పడ్డ 'ఫిలోమినా' మీనాలాంటి కళ్ళు మరో క్షణానికి ఎర్రబడ్డాయి. తన గోళ్ళరంగుకన్నా ఎర్రగా!

"ఛీ! దుక్కలాగా యెదిగావ్. ఇంకా యెన్నాళ్ళీ బ్రతుకు? ఫో! ఫో! ఏదన్నా పనిచేసుకో. ఇంకా చిన్న పిల్లవా ఏంటి? గెజీ బిచ్" ఆ విసుగులోనే విసురుగా జారిపోయిందా "కేక్"-ఆ "ఎర్రపిల్ల" గొంతులోకి.

కేకు దక్కక గతుక్కుమందా "నల్ల పిల్ల."

అలా పాలొంత్రం దాకా ఎన్నో పిర్రలు గీకి, ఫలితం దక్కక, పరిగెత్తిందా పిల్ల మిల్క్-పార్లర్‌కు.

"ఒసేయ్! నువ్వు పెద్దపిల్ల వవుతున్నావ్. ఇంక మరో పనిచూసుకో ఫో! ఇంకా చిన్న గుంటలాగా ఇక్క-డేమిటి?"- మరో చిన్న పిల్లకు ఛాన్సిచ్చిన మిల్క్-పార్లర్ సేల్సుగర్ల్ గదిమిందా నల్ల పిల్లను.

* * *

"పదేళ్ళలోపు పిల్లలకే రొట్టెలు. ఇంక నీకు ఇవ్వరు. మొన్న చెప్పలా!? మళ్ళీ తగలడ్డావేం?"

ఎంత విసుక్కు-న్నా కదలని ఆ నల్ల పిల్లను మెడపట్టుకు నెట్టబోయింది తెల్ల దొరసానివారి నల్ల పనిమనిషి.

"ఆయా! ప్లీజ్ స్టాప్ ఇట్." అరిచిందా దొరసాని. ఆ తర్వాత దగ్గరకు పిలిచిందా పిల్లను.

బితుకు బెతుగ్గా దగ్గరకొచ్చిన ఆ పిల్లను ఏవేవో ప్రశ్నలడిగింది ఆమె. వాటిల్లో తన పేరు ఒక్క-టే చెప్పగలిగిందా పిల్ల—నాగి అని. మిగిలిన అన్నింటికీ ఆ నల్ల పనిమనిషే చెప్పింది. అన్నీ విన్న దొరసానమ్మ ఆయాకు ఇంగ్లీషు తెలుగులో ఏదో చెప్పింది.


కావలెను

(Registered by Government)

ఉద్యోగములు : (1) Managers. (2) Teachers (3) Clerks.

మా బ్రాంచీలలో పై ఉద్యోగములు చేయుటకు S. S. C. to Degree చదివిన స్త్రీ. పురుషుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి నిర్ణీత దరఖాస్తు ఫారము కొరకు రు. 6/-లు ఈ క్రింది అడ్రసుకు ప్రకటన వెలువడిన 12 రోజులలోగా M. O చేసి పొందవలెను.

Principal
S. N. A. T. Training Institute,
Chilakaluripet, Guntur Dt A. P.



ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయుండి.

Address
Jeevan Kalyan (B.D-8)
(P. O) Katri sarai (Gaya)




అయనకేం ?

మగ మహారాజు !

1717-1774 మధ్య కాలంలో టర్కీని పాలించిన సుల్తాన్ ముస్తఫా-iiiకు 582 మంది సంతానం. అయితే వారందరూ మగవారే కావటం ఇందులో ప్రత్యేకత.

రొట్టెలు పంచడం పూర్తయింది.

"ఇంకా ఇస్తారేమో! ఇస్తారేమో!" అని కాచుక్కూర్చున్న నాగి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

నీటి కళ్ళ "నాగి"ని ఆ నల్ల పనిమనిషి చాలా వూరు త్రిప్పి నడిపించి ఓ యింటికి తీసికెళ్ళింది.

ఆ యింటామె "ఆయా" మాట వినగానే ఆనందంతో యెగిరింది.

ఎగిరాక కూర్చుని. "నాగి"ని ఏవేవో ప్రశ్న లడిగింది.

అన్నింటికీ ఆ నల్ల పనిమనిషే జవాబులు చెప్పింది.

అన్నీవిన్న ఆ యింటామె "ఇసకతోట సరుకా! ఈ పిల్లను నేను భరించలేనమ్మా! అంతా దొంగ సరుకు. నేను భరించలేను పొమ్మను" అని పంపించేసింది.

"దేవుడొరవిచ్చినా దక్కే రాతుం దొద్దూ?" అంటూ నాగినెత్తిన చిటిక్కిన మొట్టి మరీ పొమ్మందా పిల్లను నల్ల పనిమనిషి.

* * *

రాక్షసి రంగులా నల్లగా ఉంది ధాత్రి- ఆ రాత్రి.

రక్కసిపొంగులా చిక్కగా ఉంది చీకటి- ఆ రాత్రి.

అందమైన కలల్ని కరిగించి పోతపోసి పైనుంచినట్లున్న చంద్రుడు - తుప్పుమన్న తూటాలా, వెలావెలాబోయి వెక్కిరిస్తున్నాడు.

ఆ చీకట్లో కనిపించే గుడిసెలు 'నిలబడి వున్నాయో, కూలబడి వున్నాయో' నిర్ణయించడానికో నిపుణుల సంఘమే కావాలి!

ఆ గుడిసెలపైన చీకటి — గుడిసెల్లో ఆకలిలా దట్టంగా వుంది.

ఆ గుడిసెల్లో చీకటి — గుహల్లో ఆకలిలా భయంకరంగా వుంది.

ఆ గుడిసెల్లో ఓ గుడిసె- అన్నీ గుడిసెల్లాగానే వుంది.

ఆ గుడిసె గుమ్మంలో కూలబడి, వెక్కెక్కి ఏడుస్తోంది నాగి.

అలా వెక్కెక్కి ఏడ్చే నాగి-

మూతి ముడువని మున్సిపల్ సైరనులా వుంది.

నోరు వచ్చిన నల్ల తుమ్మమొద్దులా వుంది.

నాగి ఏడుపు దారుణంగా ఉంది.

రక్తం గడ్డకట్టేలా, కన్నీరు ఆవిరయ్యేలా, గుండెలు బీటలు పడేలా భీభత్సంగా ఉంది.

ఏడ్చే నాగి కడుపులో "ఆకలి"— అడవి దున్నని అవుపోశన పట్టేలా ఉంది.

అంతరాత్మల్ని అంతం చేసేలా ఉంది.

ఏడ్చే నాగి గుండెల్ని ఆకలి రాక్షసుడు గుప్పెటతో పట్టి బంధించి ఆపి ఆపి నులుముతున్నాడు.

ఏడ్చి ఏడ్చి నాగి సోలిపోయింది.

సోలిపోయిన నాగి కళ్ళ- చింతనిప్పులా వున్నాయి. పాలిపోయిన నాగి ఒళ్ళు పురుగుపడ్డ పేడపువ్వులా వుంది.

* * *

తెలతెల వారే సమయానికి తట్టి లేపిందో తల్లి.

తట్టి లేపిన ఆ తల్లిని కావిలేసుకుని— "ఆకలి తీరేదెట్టానే?" అని బావురుమందా పిల్ల.

"ఇంకెన్నాళ్ళు లేయే ఈ కట్టాలు? పెద్దపిల్లవయే కాలం దగ్గరయిందిగా, ఆ కాస్తా అయితే యిక ఆకలే వుండదు. ఏడకు. ఏడకు" తనతో తెచ్చుకున్న 'చానీళ్ళు' తాపిస్తూ బుజ్జగిచ్చిందా ప్రక్క గుడిసె నివాసి, పొరుగు తల్లి దయావల్లి.

# ఖైదు కవిత

మనసులోని ఆశలు మోసులు వేస్తాయో లేదో పెరట్లో పూలమొక్క నడుగు
ఎడదలోని కోర్కెల కాయలు పండుతాయో లేదో పెరటివెనక పెద్దచెట్టు నడుగు
నీ అలసాల సలాలస హస్తాలు నన్నలరిస్తాయో లేదో ఆకులలో గలగలలాడే గాలి నడుగు
గుండెల్లోని రాగాలాపన రక్తికడుతుందో లేదో కోకిల కంఠాన్ని అడుగు
ఊహలకు పసిడిరెక్కలు మొలుస్తాయో లేదో కొమ్మ కొమ్మకు ఎగిరే పిట్ట నడుగు
రసరాజ్యంలో కాంక్షలు రంజిల్లుతాయో లేదో ఆవులించిన ఆకాశాన్నడుగు
కళ్ళల్లో కాంతులు ప్రతిఫలిస్తాయో లేదో లెక్కలేని చుక్కల నడుగు
కారుచీకట్లో కాంతిరాసులు కురిపిస్తావా అని రాబోయే రాకాసుధాకరుణ్ణి అడుగు
కోటికోటి అన్నార్తుల ఎండుడొక్కలు చూస్తున్నావా అని
శతకోటి కిరణాల సూర్యుణ్ణి అడుగు
సహారాలో వసంతం వెల్లివిరుస్తుందా అని మలయజ శీతలాన్ని మందానిలాన్ని అడుగు
సైబీరియాలో సామ్యవాదం పునర్జన్మ పొందుతుందా అని శ్రామిక జనసందోహాన్ని
అడుగు
మా ఆశయాల రంగవలులు నిలుస్తాయా అని సాగర సైకతంలో రేణువుల్ని అడుగు
మా కలల వీణాగానం వినిపిస్తుందా అని కడలిలోని కెరటాల్ని అడుగు
ఎస్. డి. బర్మన్ కహాఁహై, కహాఁహై, కహాఁహై? అడుగుతున్నాం మనం
జలాదో, జలాదో, జలాదో అంటోంది లంక ఆకాశవాణి
సాగరంమీది మోజు సాహిణిలా సాగుతోంది
మిన్నీటిపై మమత మాధుర్యం చిలుకుతోంది
మేఘమాలికలు మనసులో దోబూచులాడుతున్నాయి
పావురాల మేలిమి నను మాలిమిచేసేస్తోంది
గీత, సంగీత సరస్సులు నన్ను పునీతం చేస్తున్నాయి.

నా గుండె గోదావరి
సంతోష సలిలాలు
కలం కాలువలనుంచి
పాళీ బోదెలగుండా
ఆకుమడుల అక్షరాల్లో
ఇంకుతున్నాయి.

దిగుడు బావి బందిఖానాలో
ఎడతెగని నీ తలపులే
నాకు
నాకథునీశీకరాలు.

—చలసాని ప్రసాద్
(సెంట్రల్ ప్రిజన్, విశాఖపట్నం)